శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# మానవత్వం చాటిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మరోసారి మానవత్వం చాటారు. రెండేళ్ల క్రితం ఘోర ప్రమాదంలో తన కాళ్లు కోల్పోయిన శోభ అనే మహిళకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్ అందించి ఆదుకున్నారు. బుచ్చిరెడ్డిపాలెంకి చెందిన శోభ టోల్ ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో తన రెండు కాళ్లు కోల్పోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చలించిపోయి కేవలం ఒక రోజులోనే నూతన ట్రై సైకిల్ ఏర్పాటు చేయించి సదరు మహిళకు ఆదివారం సాయంత్రం అందించారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున పింఛను అందించేలా కృషి చేస్తామని వేమిరెడ్డి దంపతులు హామీ ఇచ్చారు.

## వన భోజనంలో పాల్గొన్న నారాయణ దంపతులు



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు నగరంలోని కాపు భవనం వద్ద కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వన భోజనం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు విచ్చేశారు. ముందుగా మంత్రి దంపతులకి కాపు నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కాపు భవనం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ దేవరాయుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే శివలింగానికి నారాయణ దంపతులు అభిషేకాలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. కాప్స్ రాక్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కాపు భవనంలో వన భోజనాలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ ఆర్గనైజేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఆర్గనైజేషన్‌లో నెల్లూరులో సుమారు 15 వేల మంది ఉన్నారని, ప్రపంచం మొత్తం 50 లక్షల మంది ఉన్నారన్నారు. వీరందరూ టెక్నాలజీ వెబ్ సైట్‌ద్వారా ప్రజా సేవ చేస్తుంటారని తెలిపారు. నా చేతుల మీదుగా కాపు భవన్‌లో శ్రీ కృష్ణ దేవరాయులు విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాపు భవనాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

## వెంకటరమణారెడ్డిని సన్మానించిన రామనారాయణరెడ్డి



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త –వైద్యం** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆదివారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి రామనారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డవలప్‌మెంట్ అథారిటి చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆనం వెంకటరమణారెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. వెంకటరమణారెడ్డిని రామనారాయణరెడ్డి శాలువా కప్పి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపి సత్కరించారు.

## మంత్రి నారాయణను కలిసిన సురేష్‌రెడ్డి



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త–వైద్యం** ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు చైర్మన్‌గా బీజేపీ నేత సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శనివారం గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని ఆయనతో పాటు పలువురు బీజేపీ నాయకులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు చైర్మన్‌గా నియమితులైన సురేష్‌రెడ్డిని మంత్రి నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సన్నపురెడ్డి సురేష్ తెలిపారు.

## చైర్మన్‌గా ఎంపికైన దినేష్‌రెడ్డి : ఖాజానగర్‌లో సంబరాలు



**బుచ్చి నవంబర్ 10 ప్రభాతవార్త** ఏపి ఎనిర్వరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎన్నికైన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మైనార్టీనాయకులు తెలుగుయువత మండల కార్యదర్శి సుభాని,రియాజ్ ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం సుభాని మాట్లాడుతు దినేష్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలు గుర్తించి చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిపక్షంలో పార్టీ బలోపేతానికి ,ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపుకోసం పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రతి ఒక్కర్ని అప్యాయతగా పలకరిస్తారని అయన భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కి ,మంత్రి లోకేష్‌కి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్, ఏడో వార్డు ఇన్‌చార్జి షబ్బీర్, టిడిపినాయకులు రహమత్, ఉస్మాన్, తిరిపాల్,ఖాదర్‌భాషా, షపి,దద్దు,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంక్ రోడ్డు తరహాలో పొదలకూరు రోడ్డు అభివృద్ధి

**రెండు నెలలలో పనులు పూర్తి చేసేందుకు కృషి**
**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, బట్వాడిపాలెం సెంటర్లో కోటి 50 లక్షల రూపాయల నిధులతో రోడ్డు డివైడర్ పనులకు ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పొదలకూరు రోడ్డును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామన్నారు. రెండు నెలల్లో డివైడర్ పనులను పూర్తిచేసి ప్రజలకు అందిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రోడ్ల పనులు వేగవంతంగా పూర్తవుతున్నాయని అన్నారు. అద్వాన్నపు రోడ్ల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, టీడీపీ నాయకులు పిండి సురేష్, క్లస్టర్ ఇంచార్జి ఊరందూరు సురేంద్ర బాబు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు పూడి ఆనంద్, డివిజన్ ఇంచార్జ్ అబ్దుల్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన వైసీపీ నేతలు



**విడవలూరు, నవంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని నియమితులైన సందర్భంగా విడవలూరు మండలం వరిణి గ్రామ సర్పంచ్ రావిళ్ళ మల్లికార్జున్ ఎంపీటీసీ భక్తవసలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్‌లు బండ్ల వెంకయ్య, పక్కపాటి వెంకయ్య, బద్దిపూడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్10, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం 5,850క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో68.476టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2150 కండలేరు వరద కాలువకు 2600 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99. 275 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలకు శ్రీకారం : నెల్లూరులో మంత్రి నారాయణ స్పష్టం

**నెల్లూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్ టి పి,బిల్డర్స్ అసోసియేషన్ నేతలు,అధికారులతో సమావేశం**

**బిల్డింగ్ ప్లాన్ త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు మరిన్ని చర్యలు**





**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 10,ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాలలో బిల్డింగ్ ప్లానింగ్ అప్రూవల్ సిస్టం ఎలా జరుగుతుందో అధ్యయనం చేసేందుకు 20 రాష్ట్రాలకు టౌన్ ప్లానింగ్ అధికారులను పంపించి ప్రజలకు సులభంగా అనుమతులు ఇచ్చేలా, మున్సిపల్ శాఖ వెబ్ సైట్లోనే డబ్బులు చెల్లిస్తే తక్కువ టైంలోనే అనుమతులు వచ్చేలా,సింగల్ విండో విధానాన్ని అమలు చేయనున్నట్లు ఎల్.టి.పి లకు, బిల్డర్స్ అసోసియేషన్ నేతలకు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.ఆదివారం మధ్యాహ్నం నెల్లూరు కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సమావేశం హాల్ ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఐదు అంతస్థుల కన్స్ట్రక్షన్ లో ఏవైనా డీపేషన్స్ వస్తే ఎల్ టి పిల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా పెడతామని చెప్పారు.అనేక రష్ట్రాలలో అమలులో ఉన్న బెస్ట్ విధానాన్ని ఏపీకి తీసుకొచ్చామని వివరించారు.నిబంధనలు ప్రకారమే సెట్ బాక్స్ కూడా వదిలేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని డిపార్టె మ్ంట్ల సర్వర్లను అనుసంధానం చేసి డిసెంబర్ నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం తెలియజేశారు.నూతన లే అవుట్ లలో కచ్చితంగా 9 మీటర్ల రోడ్డును వదిలేలా నిబంధనలో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. బిల్డర్లకు లే అవుట్ దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్ణీత వ్యవధిలోని అనుమతులు ఇచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఆయన నూతన సంస్కరణల గురించి వారికి వివరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా మా ప్రభుత్వం హయంలోనే బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు ఆన్లైన్ ద్వారా అనుమతులు ఇచ్చామని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారి నివేదిక ఆధారంగా నూతన సంస్కరణలను తీసుకొస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డిటిసిపి,మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ సిపి, ఏసీపీ, టిపిఓలు,లె టి పి నేతలు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు సత్యనారాయణ వ్రతంతో ఘనంగా లక్ష దీపోత్సవం

**501 మంది దంపతులచే సత్యనారాయణస్వామి వ్రతం**
**మంత్రయుక్తంగా నిర్వహించిన చండీ హోమం**
**భారీగా తరలివచ్చిన భక్తులు**





**నెల్లూరు రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఉదయం విశేష చండీ హోమం, 501 మంది దంపతులచే సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి వ్రతం ఘనంగా నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కి, వేమిరెడ్డి కోటరెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష చండీ హోమంలో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సత్యానారాయణ స్వామివారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 501 మంది దంపతులచే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతుల చేతులమీదుగా వేద మంత్రోచ్చరణల మధ్య సత్యనారాయణ వ్రతం జరిగింది. అనంతరం భక్తులకు వి.ఆర్.సి మైదానంలో అన్నదానం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీ పో త్స వ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో కావలిలో మినిస్టేడియం నిర్మాణం : శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



**కావలి, నవంబర్ 10 ప్రభాతవార్త** అంతర్జాతీయ ప్రమాణాలతో కావలి పట్టణంలో మిని స్టేడియం నిర్మాణానికి త్వరలో చర్యలు చేపడుతున్నట్లు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. ఆదివారం కావలిలోని డ్రిస్టిక్ట్ స్పోర్ట్స్ అథారిటికి చెందిన సబ్‌సెంటర్‌ను ఆయన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి సందర్శించారు. కావలి ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేసిన ఆయనను ఎమ్మెల్యే దగుమాటి ఘనంగా సత్కరించారు. మినిస్టేడియం నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనను, ప్రణాళికలపై ఎమ్మెల్యే దగుమాటి ఆయనకు వివరించారు. కావలి మినిస్టేడియం ఆవరణంలో ఆయన మీడియాతో మాట్టాడారు. కావలి క్రీడాప్రాంగణం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపడతామన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో త్వరలో మల్టిపర్పస్ మినిస్టేడియం నిర్మాణాలను పూర్తిచేస్తామన్నారు. “ఖేలో ఇండియా” ద్వారా నిధులు సమకూరుస్తామన్నారు. త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడలకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎపిలో క్రీడా సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో క్రీడావికాస్ కేంద్రాలు, స్టేడియంల నిర్మాణాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు చేపడుతున్నామన్నారు. నలభైశాతం నుంచి తొంభైశాతం వరకు పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. 2019లో వైసిపిపాలనలో క్రీడా రంగానికి గ్రహణం పట్టిందన్నారు. కేవికే భవనాలు, స్టేడియం నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు మళ్లి టిడిపి అధికారంలోకి రావడంతో క్రీడారంగానికి రాష్ట్రంలో పూర్వవైభవం వస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా నిలిచిపోయిన అన్ని కేవికేలను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. అంతర్జాతీయన స్థాయిలో ఆంధ్రాక్రీడాకారులు రాణించేదిశగా చర్యలు చేపడతామన్నారు. పారిశ్రామికవేత్తలు, దాతలు ప్రోత్సహిస్తే క్రీడారంగంలో అనుకున్న లక్ష్యాలు సాధించగలమన్నారు. క్రీడాకారుల భద్రతకు భరోసాగా యూనిఫామ్ ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉండేలా చేస్తామన్నారు. క్రీడాప్రోత్సాహకాలు, క్రీడాసదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ పెట్టిందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2027లో ఎపిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా సియం చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు.

**సియం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా క్రీడాంధ్రప్రదేశ్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా శాప్ పనిచేస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. అందులో భాగంగా శాప్ చైర్మన్ రవినాయుడు డియస్ఎల పర్యటన చేస్తున్నారన్నారు. క్రీడాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారన్నారు. క్రీడాభివృద్ధికి శాప్‌చైర్మన్ కృషి అభినందనీయమన్నారు. కావలి మినిస్టేడియంపై శాప్ ప్రత్యేకదృష్టి పెట్టిందన్నారు. ఆ దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. క్రీడాప్రాంగణం మినిస్టేడియం నిర్మాణానికి తనవంతు కృషిచేస్తానన్నారు. నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామన్నారు. కావలి నియోజకవర్గాన్ని క్రీడాపరంగా అభివృద్ధిచేయాలని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలిపట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, తిరివిధి ప్రసాద్, తటవర్తి వాసు, జనసేన కావలి పట్టణ అద్యక్షులు పొబ్బ సాయివిఠల్, జనసేన సీనియర్‌నేత యంవి.సిద్ధు, క్రీడాకారులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టించుకోని సంబంధిత శాఖలు





**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** చిన్నారులు మారం చేస్తే వారిని బుజ్జగించేందుకు పక్కనే ఉన్న దుకాణంలో ఏదో ఒక తినుబండారం ఇప్పించాలని పెద్దలు అనుకొంటారు. పిల్లలుమాత్రం రంగులతో మెరిసే ప్యాకింగ్ వైపు మొగ్గు చూస్తూ ఉంటారు.ఆ రంగుల ప్యాకెట్లు పిల్లలకు అనారోగ్యం పాలు చేస్తున్నాయి. ప్రధానంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల వద్ద ఎటు చూసిన ఈ రంగుల ప్యాకెట్లు వేలాడదీసే దుకాణాల్లో కన్పిస్తున్నాయి. ఇటీవల కాలంలో పలు సంస్థలు సైతం పిల్లలను ఆకట్టుకొనే విధంగా ఈ రంగుల ప్యాకెటను తయారుచేస్తున్నారు. సాధారణంగా విద్యార్థులు ఇంటి నుంచి పాఠశాలకు వెళ్ళే సమయంలో ఉదయాన్నే తినేందుకు పెద్దగా ఇష్టపడరు. దీంతో పాఠశాలలకు వెళ్ళినఅ క్కడ ఉన్న దుకాణాల్లో ఏదైనా కొని తినేందుకు ఇష్టపడుతుంటారు.ఈ క్రమంలో వారికి చిప్స్ వేపుడు చేసిన పదార్థాలు రంగు ప్యాకెట్లలో పెట్టి విద్యార్థులను ఆకట్టుకొనే విధంగా షాపులు తయారవుతున్నాయి. ప్రధానంగా పాఠశాలలకు విద్యార్థులు అధిక శాతం ఇలాంటి రంగురంగుల ప్యాకెట్లతో లభ్యమయ్యే పదార్థాల్ని తీసుకొంటున్నారు. ఇటీవల కాలంలోఅనేక మంది విద్యార్థులు రంగు లప్యాకెట్లు తిని అక్కడక్కడ ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకొంటున్న పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులను ఆకటు ట్టకొనే విధంగా ఉండటంతో వీటిపై వారు మక్కువ చూపుతున్నారు. పలు ప్రాంతాల్లో జన విజ్ఞానవేదిక ఈపొట్లాలల్లో ఉన్న వస్తువుల్ని చించి బయట పెట్టి వాటిని అగ్గిపుల్లతో వెలిగించిన అవి పూర్తిగా మండే స్వభావం కలిగివున్నాయని వారు ప్రజలకు అవగాహా కల్పించారు.

**పోటీతత్వం :** ఇలా కాలంలో ఈ రంగుల ప్యాకెట్లు విక్రయించే సంస్థలు మధ్య పోటీతత్వం ఏర్పడింది. ప్యాకెట్లలో లోపలి భాగంగా గిఫ్ట్‌లు ఉన్నాయంటూ చిన్న చిన్న ప్లాస్టిక్ బొమ్మలు, కార్టూన్‌లు పెట్టి అందించడమే కాకుండా ప్యాకెట్ లోపల ఉచితంగా బొమ్మలు ఉన్నాయని ప్రచారం కూడా చేపడుతున్నారు. ఇటీవల కాలంలో విద్యార్థులు రంగుల ప్యాకెట్లపైనమక్కువ చూపుతున్నారు. చిన్నారుల ఆరోగ్యాన్ని ఇబ్బందులు పాలు చేసే ఇటువంటి నాణ్యత లేని తినుబండారాల విషయంలో సంబంధిత శాఖ ఏ ప్రాంతంలో దాడులు చేసిన దాఖలు లేవు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని హరించే విధంగా పుట్టగొడుగుల వస్తున్న ఇలాంటి రంగు ప్యాకెట్లపై దృష్టిసారించి వాటిపై ఆకస్మికంగా దాడులుచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**వాటివలన అనేక ఇబ్బందులు : డాక్టర్ వంశీకృష్ణ , చిన్నపిల్లల వైద్య నిపుణులు** రంగు ప్యాకెట్లల్లో వస్తున్న రింగులు, చిప్స్ వంటివి తినడం వలన చిన్నారులకు అనారోగ్యంపాలు కావడానికి అధిక అవకాశాలు ఉన్నాయని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. జంక్ ఫుడ్ లాంటివి తరచూ విద్యార్థులు తినడం వలన కడుపునొప్పి మలబద్దకం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయన్నారు. అంతే కాకుండా ఎదిగే పిల్లల్లో ఆకలి కూడా మందగిసుత ందన్నారు. వీలైంత వరకు మార్కెట్‌లో లభించే రంగు ప్యాకెట్లను తీసివ్వకపోవడం మంచిదని ఆయన సూచించారు.

## భయం గుప్పెట్లో సాంఘికసంక్షేమ వసతిగృహం...పట్టించుకోని అధికారులు




**బిట్రగుంట, నవంబర్10, ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాదరావుపేట గ్రామపంచాయతీలోని సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతిగృహం విద్యార్తులు భయంగుప్పెట్లో బిక్కుబిక్కుమంటు కాలంవెళ్ళ బుచ్చుతున్నారు. వసతిగృహంచుట్టు విషసర్పాల వలయం తయారయ్యింది. వసతిగృహంప్రక్కనే గతకొన్నిన ంవత్సరాలుగ శిధిలావస్తకు చేరివున్న బాలికల వసతిగృహాల గదులు తొలగించకపోవడంతో ఈపరిస్థితి తలెత్తింది. దీనికితోడుబాలుర వసతిగృహంలోకి వెళ్ళాలంటే రోడ్‌పై ముళ్ళకంపలు దట్టంగ పెరిగి తీవ్రఅసౌకర్యంగ తయారైంది. గతంలో ఎన్నోమార్లు శిదిలావస్తకు చేరుకున్న బాలికల వసతిగృహాల భవనాల్లో విషసర్పాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని మండలస్థాయినుంచి జిల్లా కలెక్టర్ వరకుఫి ర్యాదులు చేసిన శిదిలావస్థ భవనాలు తొలగించలేదు దీంతో బాలుర వసతిగృహ విద్యార్దులు రాత్రులందు నిద్రలేమితో ఇబ్బందులు పడుతున్నారుబాలికల శిదిలావస్థ బవనాలు తొలగించి ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడి కేంద్రాలకు భవనాల కొరతవున్న నిర్మించుకోలేక అధికారులు సోద్యం చూస్తున్నారు . ఇకనైన ప్రజాప్రతినిధులు, జిల్లాస్తాయి అదికారులు స్పందించి బాలుర వసతిగృహానికి రక్షణ కల్పించి విద్యార్దుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

## బోగోలు యాదవపాళెంలో విద్యుత్ తీగలతో పొంచివున్న ప్రమాదం



**బిట్రగుంట, నవంబర్10, ప్రభాతవార్త :** బోగోలు మేజర్‌పంచాయతిలోని యాదవపాళెంలో రామమందిరం ప్రాంతంలో విద్యుత్‌తీగలతో ప్రమాదం పొంచివుందని గ్రామస్తులు తీవ్రాందోళన వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్‌స్త ంబాల వైర్లు గతంలో నాలుగుసార్లు తెగి గ్రామంలో రోడ్‌పైపడి తృటిలోప్రమాదాలు తప్పాయని అయితే తెగినచోటే అదేవైర్లతో అతుకులు వేయడంతో కొద్దిపాటి గాలులు వీచిన మల్లా తెగిపోయే అవకాశం వుందని ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఈవిషయాన్ని పలుమార్లు అదికారుల దృష్టికి తీసుకుపోయిన సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇకనైన సంబందిత అదికారులు స్పందించి దెబ్బతిన్న వైర్లస్తానంలో కొత్తవైర్లు అమర్చాల్సిందిగప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

## ఉపాదిహామి నిధులతో సిసిరోడ్ల నిర్మాణానికి శ్రీకారం



**బిట్రగుంట, నవంబర్10, ప్రభాతవార్త:** బోగోలు మేజర్‌పంచాయతిలోని దళితవాడల్లో ఆదివారం ఉపాదిహామీ పదకం నిధులతో సిని రోడ్ల నిర్మాణానినికి మాజి ఎంపిటిసి సభ్యుడు చిలకపాటి వెంకటేశ్వర్లు భూమిపూజచేసి నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. కావలి ఎంఎల్‌ఏ డివి కృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మేజర్ పంచాయతీల్లో అవసరమైనచోట సిసిరోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు చేపట్టి ఈఏడాది డిశంబర్ నాటికి పూర్తిచేస్తామని ఈ సందర్బంగ ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సి సీనయ్య, జి నాగరాజు, జి సంజయ్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారితేనే మీ బతుకులు బాగు పడతాయి



**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా , కేడీలుగా, అనుమానితులుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రంగనాథ్ గౌడ్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో ఉన్న మీరు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని సూచించారు. మీ తీరు మారితేనే మీ బతుకులు బాగు పడతాయని, తీరు మారకపోతే మీ కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## బెల్టు షాపులు అరికట్టాలి




**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని, టెండర్ల ద్వారా షాపులు కేటాయించిన వారు వాటి మీద సంబంధిత ఎక్సైజ్ అధికారుల్లో నియంత్రణ లేకపోవడంతో బెల్టు షాపులు ప్రతి ఊరిలో వెలిశాయని సీపీఎం మండల కార్యదర్శి గండవరం బుజ్జయ్య అన్నారు. కోవూరు మండల సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ప్రజాపోరు జాతా మండలంలోని నేతాజీనగర్, శ్రీనివాసపురం, పోతిరెడ్డిపాలెం గ్రామాల్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం పాలసీని కూటమి ప్రభుత్వం డబ్బులు రాబట్టుకునేందుకు ఒక వనరుగా ప్రయోగిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని, మద్యం ధర తగ్గించడంతో జనాలు మత్తులో మునుగుతున్నారన్నారు. గుడిలు, బడిలు సమీపంలో మద్యం షాపులు ఏర్పాటు చేయకూడదనే నిబంధన ఉన్నా సాలుచింతల సెంటర్ ప్రాంతంలో గుడి వద్ద షాపే అందుకు నిదర్శనమన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న వాటిపై ప్రభుత్వ దృష్టి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేషయ్య, ఎస్‌కే బాబు, సర్దార్, రమేష్, అఫ్రోజ్, విజయ్, మల్లికార్జునరెడ్డి, కాలేషా, ఫాతిమా, తదితరులు ఉన్నారు.

## సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యవసర వస్తువుల వితరణ

**కావలిరూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త :** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యవసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్‌పుస్తకాలను ఆదివారం అందచేయడం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. పేదపిల్లలను సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, రాధ దంపతులకు, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె.ఆనంద్ కుమార్, డాక్టర్ టి.మాధవిలత దంపతులకు, డాక్టర్ పి.పద్మజకు, డాక్టర్ పార్థసారథిరాజు, డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్, కె.ఝాన్సి దంపతులకు, యం.నితిన్‌కుమార్, నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తెలియచేశారు. పిల్లలు ఎంతో ఇష్టంగా చదువుకోవాలని తెలిపారు.



## అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లాకు నాల్గవ స్థానం




**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో నవంబర్ 8వ తేది నుంచి 10వ తేది వరకు జరిగిన అంతర్ జిల్లాల సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా పురుషుల జట్టు నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకుంది. గెలుపొందిన ఈ జట్టుకు రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేసన్ అధ్యక్షుడు వై. విజయశంకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావుల చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ పోటీల్లో నెల్లూరు జిల్లా జట్టు తృటిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకునే అవకాశం తప్పిందన్నారు. అయినా పురుషుల జట్టు మంచి ప్రతిభ కనబరిచిందన్నారు. ఈ జట్టులోని సభ్యుడు నెల్లూరు జిల్లా గునపాడుకు చెందిన పి. సురేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 2025 జనవరి నెలలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో సురేష్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, జిల్లా అడ్వైజరీ బోర్డు సభ్యులు సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

## లక్ష సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేయాలి

**– టీడీపీ నేతల పిలుపు**



**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలను నమోదు చేసే దిశగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల సహకారంతో పనిచేస్తున్నామని కోవూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం నెల్లూరులోని కోవూరు ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 26 తేది నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గడిచిన 10 రోజుల్లో నియోజకవర్గంలో 15 వేల సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. టీడీపీ సభ్యత్వాన్ని తీసుకునేందుకు యువతీ, యువకులు, మహిళలు ఎంతగానో ఆసక్తి చూపడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల వారికి ఉన్న అభిమానం అద్దం పడుతుందన్నారు. రానున్న రోజుల్లో లక్ష సభ్యత్వాలను నమోదు చేసే దిశగా నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభ్యత్వ నమోదు విషయంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న ప్రతి నాయకునికి, కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల కాలనీ రోడ్డు గుంటలను పూడ్చుకున్న దివ్యాంగులు



**కావలిరూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త :** కావలి ముసునూరు దివ్యాంగుల కాలని అనునిత్యం రాకపోకలు సాగించే కాలనీ ఏర్పడిన నాటి నుండి కాలనికి వెళ్లేరోడ్డు గుంటలమయంతో ఉండడం వలన రాకపోకలు సాగించే దివ్యాంగులకు కాని, వేరే ఇతర ప్రజలకు కాని ఎంతో ఇబ్బందికరంగా మారింది. దివ్యాంగుల కాలని అధ్యక్షులు తెలుగుదేశంపార్టి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగుల సహకారంతో దివ్యాంగుల కాలనీకి వెళ్లే రోడ్డు గుంటలను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా మండవ వెంకట్రావు మాట్లాడారు. దివ్యాంగుల కానలీకి వెళ్లే రోడ్డు విపరీతమైన గుంటలుపడి దివ్యాంగులకు సంబంధించిన మూడు చక్రాల వాహనాలు, ఇతర వాహనాలు ఆ మార్గం గుండా వెళ్లాలంటే దివ్యాంగులు, ఇతర వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నందున దివ్యాంగుల సహకారంతో గుంటలు పూడ్చడం జరిగిందని తెలియచేశారు. నాకు సంబంధించిన మూడుచక్రాల చైతన్య రథం ఈ మార్గం గుండా వెళ్లాలంటే వారానికి కనీసం రెండు, మూడుసార్లు మరమ్మత్తులకు గురౌతుందని తెలియచేశారు. అదే కాలనీకి చెందిన మహబూబ్‌బాష, శ్రీను, వెంకటేశ్వర్లు, బాష, ప్రళయకావేరి రాజు మొదలగు దివ్యాంగుల వాహనాలు కూడా అనునిత్యం ఈ రోడ్డుగుండా వెళ్లడం వల్ల మరమ్మత్తులకు గురౌతున్నాయని తెలియచేశారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడకుండా దివ్యాంగులు స్వచ్ఛందంగా ఈ రోడ్డుగుంటలను పూడ్చడం జరిగిందని తెలియచేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దివ్యాంగుల కాలనీలో సరైన రోడ్లు, డ్రైనేజి లేక ఇళ్లల్లోకి నీరు రావడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఈ కాలనీకి వెంటనే రోడ్డు వేయిస్తామని తెలియచేయడం జరిగిందన్నారు. వెంటనే కాలనీకి రోడ్డు, కరెంటు సౌకర్యం కల్పించి దివ్యాంగులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కాలని దివ్యాంగులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవస్థానం నందు కార్తీక వన సమారాధన



**కావలిరూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త :** కావలి పట్టణం ముసునూరులోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంనందు ఆదివారం 11వ కార్తీక వన సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంది 10 గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరిగింది. 10 గంటలనుండి 12:30 నిముషముల వరకు శివపార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మంత్రపుష్పం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణి చేయడం జరిగింది. తదుపరి వనసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 600ల మందికి భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా బ్రాహ్మణసంఘాల ప్రధాన కార్యదర్శి యిసుకపల్లి కామేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు పివియస్ ప్రసాద్ మరియు బ్రాహ్మణ మహాసభ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పొగనారు అమ్మకాలు




**కలిగిరి, నవంబర్10, ప్రభాతవార్త;** సీజన్ మొదలవ్వడంతో పొగనారు అమ్మకాలు జోరందుకున్నాయి. కలిగిరి పొగాకు బోర్డు పరిదిలో కలిగిరి, వింజమూరు, ఎయస్‌పేట, కొండాపురం, దుత్తలూరు, కావలి, మండలాలపరిదిలో రైతులు పొగతోట పంటలు వేస్తారు. దీనికి సంభందించి పొగనాట్లు మొదలవ్వడంతో కొందరు రైతులు పొగనారు మళ్లు పోసుకోగా చాలామంది రైతులు కొనుగోలుమీదనే ఆదారపడి పొగాకు పంట సాగు చేస్తుంటారు. ఎందుకంటే పొగనారు సాగుబడి చాలా సున్నితమైనది. అధిక పెట్టుబడులు, అత్యంత ఇబ్బందికరంగా ఉంటుంది. వానలు పడినా, ఎండలు పెరిగినా నారుమళ్ల తట్టుకోవడం కష్టమైన పని. అంతేగాకకర్చుతోకూడుకున్న పని అందుకోసం చాలామంది రైతులు కొనుగోలుపై ఆదారపడుతుండగా కొద్దిమంది మాత్రం పొగనారుమళ్లు పెంపకంలో కీలకంగా వ్యవహరిస్తుంటారు. ఎరకాకు నారుమడికి లక్షకుపైగా కర్చు పెడతారు. అన్నీచేసి నారు అమ్మకాలు మొదలైతే ఒక్కోసారి మూట(6వేలమొక్క)రు 1000రూపాయలుకూడా రేటు పలకదు. ఇవన్నీ తట్టుకొని నిలబడగలిగితేనే పొగనారుమడులు పోయాలి. ఒక్కోసంవత్సరం సకాలంలో వర్షాలు పడి, రైతులుదుక్కిసేద్యాలు తయారైతే ధర బాగా పలుకుతుంది. సీజన్లో పొగనారుమూట రు. 5వేలకు పైగా పలుకుతుంది. ఈసంవత్సరంకూడా ముందు వానలుపడ డంతోపొగనారుకు కొంతవరకు గిరాకీ పెరిగింది. మొదట మూట ధర రు15వందలు మొదలై ఒకానొక దశలో మూట 5,500లకు పలికింది. ప్రస్తుతం మూట ధరరు. 4వేలనుండి రు. మ4500లవరకూ పలుకుతుందని రైతులు చెబుతున్నారుఈ ధరలు ఇలానే ఉంటే నారుపోసిన రైతులకు మంచి లాభాలేవ స్తాయని కొందరు రైతులు చెబుతున్నారు.. పొగనాట్లు ఈ జిల్లాకన్నా ప్రకాశంజిల్లాలో ముందుగా నాట్లు వేస్తారు. అక్కడ నారు చాలని రైతులు ఈ ప్రాంతాలకు వచ్చినారుకొనుక్కోని వెళ్తుంటారు. ఈవిదంగాకూడా కొగనారు రేటు పెరగడానికి ఒకకారుణమని రైతులు చెబుతారు. గతంలోఇక్కడపెంచిన నారుమళ్ల సరిగా అందని రోజుల్లో ఈ ప్రాంత రైతులు రాజమండ్రి ప్రాంతాలకు వెళ్లి నారుతెచ్చినాటుకునేవారు. మొత్తంగా వానాలు సకాలంలో పడడంతోమెట్టపంటయైన పొగాకు నాట్లుఅదికంగానే సాగుతున్నాయని చెప్పాలి. ఇది ఇలా ఉంటే అదిక పెట్టుబడులు బోర్టు సవాలక్ష ఆంఒలు విదించడం, బ్యారన్ కౌలు, లధిక కూలీలువెరసి చాలామంది రైతులు ఇతరపంటలైన జామాయిల్, సవకలాంటి ప్రత్యామ్నయపంటలపై మొగ్గుచూపుతున్నారు.

## తెదేపా సభ్యత్వం గౌరవప్రదం



**వలేటివారిపాలెం నవంబరు 10, ప్రభాతవార్త :** మండలంలోని అంకభూ పాలపురంలో ఆదివారం తెదేపా సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రాం ాంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ అద్వకేట్ ప్రగడ శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం వలన కలిగే ప్రయెజ నాలు వివరించారు. 18ఏళ్లుదాటిన వా రంతా స్వచ్ఛందంగా సభ్యులుగా చేరాల ని సూచించారు. ప్రధానంగా ప్రతి సభ్యునికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందన్నారు. పైగా తెదేపా సభ్యత్వం గౌరవప్రదం అన్నారు. తెదేపా నేత పెగడా మోహన్‌కుమార్ మాట్లాడుతూ స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల మేరకు సభ్యత్వ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచు శ్రీనివాసులు, ఆర్‌ఎంపీ ప్రసాద్, మంగి సురేష్, బత్తుల సైదులు, మల్లెల అంకయ్య, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## అపార్‌తో అల్లాడుతున్న విద్యార్దులు, తల్లిదండ్రులు



**వలేటివారిపాలెం నవంబరు 10, ప్రభాతవార్త :** విద్యార్దుల అకడమిక్ సమాచారాన్ని నిక్షిప్తం చేసెందుకు కే ంద్రప్రభుత్వం ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంటు రిజ స్ట్రీ (అపార్) అనే వ్యవస్తను తీసుకొచ్చింది. దీని ద్వారా ప్రతి విద్యార్ధికి అపార్‌కార్డును మంజూరు చేస్తారు. ఒక విద్యార్ధి ఒక నేషన్ అనే పద్ధతిలో ఈ కార్డు ఉంటుంది. దీనిలో విద్యార్ధి పేరు, పుట్టిన తేదీ, పోటో, క్యూఆర్ కోడ్, 12 అంకెలతో గుర్తింపు నంబరు కేటాయిస్తారు. విద్యార్ధికి సంబందించిన పూర్తి సమాచారం ఇందులో నిర్లిప్తం కావడంతో దేశంలో ఆ విద్యార్ధి ఎక్కడైనా ఇతరత్రా సర్టిపికెట్స్ అవసరం లేకుండా చదవడానికి వీలు కలుగు తుంది. సంబందిత విద్యాభ్యాస వివరాలు అన్ని పొందుపరుస్తారు. ఇది విద్యార్దులకు చాలా ఉపయోగకర ం. ప్రస్తుతం ఎదురువుతున్న ఇక్కట్లు ఏంటంటే. అపార్ నమోదు ప్రక్రియ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జరుగుతుంది. విద్యార్ధి పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంది. స్కూలు రికార్డు, యూడైజ్, ఆధార్‌కార్డుల వివరాలు అన్నీ ఒకే విధంగా ఉంటేనే నమోదు ప్రక్రియ ముందుకు పోతుంది. వలేటివారిపాలెంలో దాదాపు ప్రాధమిక , ప్రాధమికోన్నత , ఉన్నత పాఠశాలలు, కేజీబీవి, చుండి మోడల్‌స్కూలుతోపాటు ప్రైవేటు పాఠశాలలు దాదాపు 60దాకా ఉన్నాయి. సుమారు 5వేలమందిదాకా విద్యార్దులు ఉన్నారు. వీరందరికి అపార్ నమోదు చేయాల్సి ఉంది. ఆధార్ వివరాలు స్కూలు రికార్డుతో సరిపోవడం లేదని స్కూలు రికార్డు ప్రకారం ఆధార్‌ను సరిచేసుకోమని ఉపాధ్యాయులు విద్యార్దులకు సూచిస్తున్నారు. అయితే దాదాపు 80శాతం విద్యార్దులకు ఇవి ఒకదానకొకటి పొంతనలేదు. ప్రధానంగా ఆధార్‌కార్డుకు స్కూలు రికార్డుకి పుట్టినతేదీ, పేరు, తండ్రిపేరు అడ్రసు తదితర వివరాల్లో చాల తేడాలున్నాయి. దీంతో అపార్ నమోదు ప్రక్రియ ముందుకుసాగక ఉపాద్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఆధార్‌కార్డు సరిచేసుక రమ్మని విద్యార్దులకు, విద్యార్దులు తల్లిదండ్రులుకు సూచిస్తున్నారు. దీంతో విద్యార్దులు వారి తల్లిదండ్రులు నానాయాతన పడుతున్నారు. ఆధార్ సెంటర్‌లో ఆధార్ కార్డు సరిచేసుకోవడానికి జననమరణాల రిజిస్టర్ ప్రకారం పంచాయతీ, రెవిన్యూ అధికారుల నుంచి ధృవీకరణ పత్రాలు లేదా 10వతరగతి మార్కులిస్టును పొందుపరచాలని ఆధార్ సెంటర్ నిర్వహకులు చెప్తున్నారు. అవిలేని విద్యార్దులను వెనకకు తిప్పి పంపుతున్నారు. దీంతో వీరంతా పంచాయతీ, రెవిన్యూ కార్యాలయాల చుట్టూతిరుగుతున్నారు. అయితే ఆయా కార్యాలయ రికార్డుల్లో వీరి వివరాలు అందుబాటులోలేవు. దీనితో వీరంతా దిక్కుతోచని స్దితిలో ఉన్నారు. స్కూలు రికార్డు ప్రకారం అపార్ నమోదుచేయించాలని పలువురు కోరుతున్నారు. అలాగే ఆధార్ కార్డుల్లో పొందుపరచాల్సిన ధృవీకరణ పత్రాలను జారీ చేయు అధికారం విద్యాశాఖాధికారులుకు కేటాయించాలని పలువురు సూచిస్తున్నారు.

**ఒకటే సెంటర్:**

వలేటివారిపాలెంలోని సచివాలయంలోనే ఆధార్ సెంటర్ ఉంది. అయితే నిత్యం అనేక మంది విద్యార్దులు ఆధార్‌లో మార్పులుచేర్పులు కోసం ఈ కేంద్రం చుట్టూతిరుగుతున్నారు. ఒక సెంటర్ ఒక ఆపరేటర్‌ని కేటాయించడంతో ఇబ ్బందులు పనిముందుకు జరగడం లేదు. కనీసం వారికి కౌన్సిలింగు ఇచ్చేనాధుడు కూడా లేకపోవడంతో ఆపరేటర్ సతమతమవుతున్నారు. ఆధార్ కేంద్రంలో వసతిలేవు. సిబ్బందిని కేటాయించా ల్సిందిగా పలువురు కోరుతున్నారు.

**విద్యాధికారి ఏమన్నారంటే...**

ఈ విషయమై మండల విద్యాధికారి మల్లికార్జునరవు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్దుల ఉజ్వల భవిష్యత్ దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఈ అపార్ వ్యవస్ధను తీసుకొచ్చిందన్నారు. తాజాగా నమోదులో పలు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రధానంగా ఆధార్ కార్డులోని వివరాలు మా స్కూలు రికార్డుల వివరాలకు పొంతనలేకుండా పోయిందన్నారు. దీనితో ఆధార్ కార్డులో మార్పులు చేర్పులకు విద్యార్దులు నానా అవస్ధలు పడుతున్నవిషయము వాస్తవమేన్నారు. త్వరలో అన్నిసమస్యలు పరిష్కారమవుతాయన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

## జెండాదిబ్బలో బాత్ రూం నిర్మాణాలకు శ్రీకారం



**సంగం నవంబర్ 10 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లలో బాత్ రూంల నిర్మాణానికి తెలుగుదేశం నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు నరేష్ చౌదరి, నెల్లూరు పెంచలయ్య మాట్లాడుతు దేవాదాయశాఖ మంతి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో బాత్ రూంలకి ఒక్క లక్ష 8 వేల రూపాయాలు మంజూరు అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఒక్కొక్క బాత్‌రూంకి 36 వేల రూపాయాలు వంతున మంజూరు అయినట్లు తెలిపారు. ఆదివారంం బాత్‌రూం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు పెంచలయ్య, సయ్యద్ సన్నావుల్లా, తాలూరు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే చొరవతో కాలువ పూడికతీత పనులు
## హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



**ముత్తుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషితో బ్రహ్మదేవం, కావలి హరిజనవాద వరకు కాలువ పూడికతీత పనులు చేసారు. స్థానిక రైతులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కాలువ పూడిక తీయడం వల్ల రైతు కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మదేవం నుంచి కావలి హరిజనవాద వరకు కాలువ పూడికతీత పనులు చేయడం వల్ల రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చేయడంతో రైతులందరూ కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అభినందించడం చాలా సంతోషదాయకం అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రైతులకు గాని ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆ కష్టాన్ని తీర్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ఒకసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. అభాగ్యమైన గిరిజనులకు సహాయ సహకారాలు అందించేందుకు వారికి అందరికి ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, పెన్షన్ ఏర్పాటుకు కృషి చేయడం చాలా సంతోషం విషయం అన్నారు.

## ఐ లవ్ కావలి సెల్ఫీపాయింట్ను సందర్శించిన శాప్ ఛైర్మన్




**కావలి, నవంబర్ 10 ప్రభాతవార్త :** కావలి పట్టణ ట్రంకురోడ్డులో ఉన్న క్వాంటినెన్స్ ఎదురుగా ఎంతో ప్రతిష్ఠాకరంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్వీయనిధులతో అత్యద్భుతంగా నిర్మించిన "ఐ లవ్ కావలి" సెల్ఫీపాయింట్ను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఎమ్మెల్యేతో ఆదివారం సందర్శించారు. వందడుగుల ఎత్తులోని జాతీయజెండాను ఆయన పరిశీలించి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగుమాటితో సెల్ఫీఫోటో దిగారు. మహనీయుల చిత్రమాలికల గ్యాలరీ, ఇప్పటివరకు కావలి నియోజకవర్గ శాసనసభ్యుల చిత్రమాలికలను శాప్ ఛైర్మన్ సందర్శించి ఎమ్మెల్యే దగుమాటిని అభినందించారు. "ఐ లవ్ కావలి" సెల్ఫీపాయింట్ను ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఎమ్మెల్యేకు రావడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి సెల్ఫీపాయింట్లను ఏర్పాటుచేస్తే ఎంతో బాగుంటుందన్న అభిప్రాయాన్ని శాప్ ఛైర్మన్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలిపట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర లీగల్సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, తిరివిధి ప్రసాద్, తటవర్తి వాసు, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బ సాయివిఠల్, జనసేన సీనియర్నేత యంవి.సిద్ధు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు తప్పనిసరి



**కోవూరు, నవంబం10 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వారానికి ఒక్క రోజు జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు హాజరైతేనే వచ్చిన అర్జీలకు తగు పరిష్కారం చూపే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి శాఖకు సంబంధించిన అధికారి సోమవారం జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి నవంబర్ 10 ప్రభాతవార్త :** ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి దంపతులు విఆర్సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీకమాస పూజలలో భాగంగా నిర్వహించిన చండీయాగం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో బుచ్చిరెడ్డిపాళెం చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దంపతులు పాల్గొని స్వామి వారి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్తిక మాసంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎంపి వేమిరెడ్డిప్రభాకర్రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్




**నెల్లూరు క్రైమ్, నవంబర్ 10, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఎస్పి జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి 11 గంటల నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ దాడుల్లో జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ 37 మందిపై 37 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 20 మందిపై 20 కేసులు, ఎంవి యాక్ట్ కేసులు 200 నమోదు, బైకులు 29 సీజ్ చేసి రూ.1,01,400లు జరిమానా విధించారు. ఈ దాడులు సంబంధించి వివరాలను ఎస్పీ తెలియజేస్తూ అసాంఘిక కార్యక్రమాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను నిరోధించే కార్యక్రమంలో భాగంగా ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్లలో వెళ్ళవద్దని కోరారు. గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు.

# ట్యాంక్ బండ్ని తలపించేలా నెక్లెస్ రోడ్డు



**నెల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త-వైద్యం :** హైదరాబాద్లో ట్యాంక్ బండ్ తరహాలో నెల్లూరులోని ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డును అభివృద్ధి చేస్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఉడా చైర్మన్గా ఎంపికైన వెంటనే బీవీనగర్లో ఉన్న ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులర్పించారు. అనంతరం కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. టీడీపీ హయాంలో తాను ఉడా చైర్మన్గా ఉన్నప్పుడు రెండ కోట్ల 50 లక్షలతో నెల్లూరులో ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డుని అభివృద్ధి చేశామని, దాన్ని మళ్లీ పూర్తి స్థాయిలో డవలప్ చేసే అదృష్టం తనకే దక్కిందన్నారు. ఉడా చైర్మన్గా రెండో సారి అవకాశం కల్పించేందుకు నందమూరి బాలకృష్ణతో పాటు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకరించారని వెల్లడించారు. నందమూరి కుటుంబ సభ్యుల ఆశీస్సులు తనకి ఎప్పుడూ ఉంటాయని కోటంరెడ్డి అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ నక్లెస్ రోడ్డులో గణేష్ ఘాట్ ఒక భాగమేనన్న ఆయన మంత్రి నారాయణ నాయకత్వంలో రూరల్ ఎమ్మెఏల్య కోటంరెడ్డి సహకారంతో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నో ఆలోచనలు ఉన్నాయని, వాటన్నింటిని కార్యరూపంలోకి తీసుకొస్తానన్నారు. తనకి దైవభక్తితో పాటు బాలయ్య భక్తి కూడా మెండుగా ఉందని వ్యాఖ్యాని ంచారు. నెల్లూరు నగరంలోని కీలక ప్రాంతాలలో పార్కులను అభివృద్ధి చేసి వాటికి ఎన్టీఆర్ పేరును పెడతామన్నారు. ఐలవ్ నెల్లూరు బోర్డులను నెల్లూరులోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసి చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు. అందరూ ఎమ్మెల్యేల సహకారంతో ఉడా పరిధిలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వందకోట్ల నిధులతో రోడ్డు నిర్మాణాలు




**వింజమూరు, నవంబర్10ప్రభాతవార్త:** ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడించి రికార్డ్ సృష్టించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో ప్రత్యేక మార్పు సాధిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి గ్రామంలో తిరిగిన ఆయనకు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు దర్శనమిచ్చాయి. నాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం టిడిపి అధికారం రాగానే రోడ్డు రూపరేఖలు మార్చాలని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో సుమారు 100కోట్ల రూపాయలతో ఆర్అండ్బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా సిసిరోడ్లు, తారు రోడ్ల నిర్మాణాలు చకచక జరుగుతున్నాయి. 8మండలాల్లో 333పనుల ద్వారా రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. మరో 20కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చి 5నెలలు పూర్తికాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.

## బలిజ భవన్లో కార్తీక వన బోజనాలు

**నెల్లూరు నవంబర్ 10 ప్రభాతవార్త :** నెల్లూరు పట్టణంలోని జిల్లా బలిజ కులస్తుల కాప్స్ రాక్స్ ఆద్వర్యంలో ఆదివారం కార్తీమాస వనభోజనం కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు విచ్చేశారు. ఈకార్యక్రమంలో బలిజ కులానికి చెందిన అన్ని రంగాలలో అతిరథ మహారధులు పాల్గోన్నారు. పురపాలక శాఖా మంత్రి నారాయణ దంపతులను కాపు యువనాయకులు కిషోర్త్రయం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంగం శ్రీరాజరాజేశ్వరానందస్వామి పాల్గోని వారిని ఆశీర్వదించారు.

## పొదలకూరు మండలం ఇనుకుర్తి వద్ద రోడ్డు ప్రమాదం

**పొదలకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలో ఇనుకుర్తి వద్ద ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొనింది. ఒక కారులో కలువాయి డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు డిటీ కి స్వల్ప గాయాలతో ప్రమాదం తప్పింది. పెంచలకోన దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణం ఇనుకుర్తి వద్ద కారుకు ప్రమాదం చోటు చేసుకుంది. గిద్దలూరు నుంచి పొదలకూరులో బంధువులను వదిలి తిరుగు ప్రయాణంలో ప్రమాదం చోటు చేసుకుంది.

## అంకమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు



**విడవలూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** గ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు అర్చనలు వివిధ రకాల పండ్లతో అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కుంకుమార్చన, పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొర్నాగిరి, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**విడవలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలం తుమ్మగుంట గ్రామం కొలువైన శ్రీ గురునాథ అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చన, అభిషేకం, అలంకరణ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు ఆనందంగా తిలకించారు. పరిసర ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు భజన భక్తి గీతాలతో కోలాహలంగా ఆలపించారు. అనంతరం అయ్యప్ప భక్తులచే భక్తిశ్రద్ధలతో జ్యోతి వెలిగించారు. భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉదయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## హర హర మహాదేవ



విడవలూరు, నవంబర్ 10, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో భక్తులు కార్తీక మాసం సందర్భంగా వందల సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలు వెలిగించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, వివిధ రకాల పూలంకరణ, విద్యుత్ అలంకరణ పూజలు చేశారు. భక్తులు హర హర మహాదేవ అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం పోసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లు 2021 సంవత్సరంలో నాయుడుపేట పుదురు గిరిజన కాలనికి చెందిన ముని నాయుడు ఆరు సంవత్సరాల బాలికకు ప్రాణం పోసిన విపిఆర్ దంపతులని ముని తల్లిదండ్రులు నెల్లూరు నగరంలో ఉన్న విపిఆర్ నివాసంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ జిల్లాలో దాతృత్వం మంచితనానికి మారుపేరు పరిచయం లేకుండానే గుండె సమస్యను తెలిపిన వెంటనే మూడు లక్షలు అందించిన గొప్ప మనసుని దేవుళ్ళని తెలిపారు. ఐటిడి ఏ అధికారిని జ్యోత్స్న ముని విషయంలో శ్రద్ధ తీసుకుని అప్పటి జిల్లా కలెక్టర్ వివి శేషగిరి బాబుకు తెలియజేయగా కొంత ప్రభుత్వం నుండి సహాయం అందించారన్నారు. కానీ బిడ్డ ప్రాణానికి ఆపరేషన్ లో ఆపద కలగవచ్చు మేము ఏమి చేయలేం తర్వాత అనే డాక్టర్లు చెప్పగా విషయం తెలుసుకున్న వేమిరెడ్డి దంపతులు ఎంత ఖర్చు అయిన పర్వాలేదు ప్రాణాలు కాపాడండి అని తెలపడం మరువలేని విషయమని కొనియాడారు. అనంతరం వేమిరెడ్డి దంపతులకు సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య, ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్, నెల్లూరు నగర అధ్యక్షులు ఏ కొల్లు నాగార్జున్, ఉపాధ్యక్షులు మాణికల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ టీమ్స్ ద్వారా ఆధార్కార్డులోని కరెక్షన్స్

**మర్రిపాడు, నవంబర్10ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠశాలల్లో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్లలో నమోదు కార్యక్రమంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందని మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్పాల్ తెలిపారు. విద్యార్థుల ఆధార్ కార్డులో ఉండే తప్పులను సవరించుకోవడానికి మొబైల్ టీమ్స్ ద్వారా మండల పరిధిలోని చిలకపాడు, మర్రిపాడు, కదిరినాయుడుపల్లి, పొంగూరు,నందవరం, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో ఈనెల 11వ తేదీ నుండి ఆధార్కార్డుల్లోని తప్పులను సవరించుకోగలరని విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతుల పక్షపాత ప్రభుత్వం - ఆనం



**ఆత్మకూరు, నవంబర్10ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఎన్డిఎ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వంగా నిలిచిందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం సబ్సిడీతో కూడిన డ్రిప్, స్ప్రింకర్లను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా 214మంది రైతులకు 2.55కోట్ల రూపాయల విలువైన డ్రిప్, స్ప్రింకర్లను 1.96కోట్ల రూపాయల రాయితీతో అందజేశారు. డ్రిప్ పరికరాలు కలిగిన వాహనాలను మంత్రి జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారు పొందిన పరికరాల వివరాలను ప్రభుత్వం చెల్లించే రాయితీ వివరాలను తెలుసుకున్నారు. మంత్రి ఆనం చొరవతో పెద్ద ఎత్తున ఏక కాలంలో పరికరాలను రాయితీతో అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంజరిగిన సమావేశంలో ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. జగన్మోహన్రెడ్డి సారథ్యంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతు సంక్షేమాన్ని విస్మరించి అనేక సంక్షేమపథకాలను అమలు చేయాలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని రాష్ట్రంలో లాభసాటిగా చేసేందుకు రైతాంగానికి అన్నివిధాల అండగా ఉంటూ పెద్ద ఎత్తున రాయితీతో కూడిన పరికరాలను తమ ప్రభుత్వం అందజేస్తుందని ఆనం తెలిపారు. ఇది ప్రభుత్వంలో నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అన్నారు. గత ప్రభుత్వంచేసిన అప్పులతో రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగానికి తమప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును అన్నదాతలు గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలని 'ఆనం' కోరారు. సామాన్య రైతులు ప్రజల ఆంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వం ఎన్డిఎ ప్రభుత్వమని ఆనం పునరుద్ఘాటించారు. రైతు పక్షపాతిగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చమనాయుడుకు రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, ఆర్డిఓ పావని, ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సత్యవాణి, ఎపిఎంఐపి పరికరాలను పంపిణీ చేసిన కంపెనీల ప్రతినిధులు విజయ్రెడ్డి, ఉపేంద్ర,అరుణకుమార్, మల్లిఖార్జున, శ్రీనివాసులు, రమేష్, శ్రీహరి, మోహన్, ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, రాష్ట్ర మహిళామోర్చా నాయకురాలు పులిమి శైలజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న కుమార్ రెడ్డికి ఘన సన్మానం



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 10, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కొడవలూరు మండలం మిక్కిలింపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జూటూరు వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరారు. మండల సమస్యల తెలిపి తెలుసుకోవడం జరిగింది. ఆయనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి

**కందుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** వేగంగా వచ్చిన కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం కందుకూరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తోకల మహేష్(32) అనే యువకుడు కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా పని చేస్తున్నాడు. మార్కెట్ యార్డు చెక్పోస్టుల వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం కందుకూరు నుంచి చెక్పోస్టు వద్ద విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో ఓవి రోడ్డులోని గాయత్రీ కాలేజీ వద్దకు చేరుకోగానే వెనుకవైపు నుంచి కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న మహేష్ ఒక్క సారి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. గమణించిన స్థానికులు ఆటోలో వెంటనే ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు అక్కడి డాక్టర్లు పేర్కొన్నారు. మృతుడు మహేష్కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తగా : మృతుడు మహేష్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన కార్యకర్తగా ఉన్నారు. పార్టీ తరుపున సోషల్ మీడియా కార్యకర్తగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాడు. పార్టీ కార్యక్రమాల్లోను ఉత్సాహంగా పాల్గొనేవారు. దీంతో పార్టీకి చెందిన పలువురు నాయకులు తోటి సోషల్ మీడియా కార్యకర్తలు మహేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ఉలవపాడులో విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు

**ఉలవపాడు, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గ్రంథ పాలకుడు విద్యార్థుల చేత నీతి కథలు చదివించి వాటిలో నీతిని బోధించారు. అనంతరం సాయంత్రం వేళలో విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఉలవపాడు గ్రంధాలయ అనుబంధ సంస్థ అయినా చాకిచర్ల గ్రంధాలయంలో లైబ్రేరియన్ రాణమ్మ ఆధ్వర్యంలో జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను పిల్లలతో చదివించి పాటల పోటీలు నిర్వహించారు.

## దాడి చేసిన కోడలు కొడుకుపై వృద్ధ తల్లి ఫిర్యాదు

**చేజర్ల నవంరబ్ 10 ప్రభాతవార్త :** చేజర్ల మండలం కొలపనాయుడుపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఓ ఆస్తి అంశంపై సాక్షాత్తు తల్లిదండ్రులపైనే వారి చిన్నకుమారుడు, కోడలు సోదరుడు అంకినపల్లి పెంచలరెడ్డి మరి కొంతమంది దాడి చేసిన సంఘటనకు సంబందించి తల్లి దాది బత్తిన రత్నమ్మ (70) ఆదివారం రాత్రి చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొలపనాయుడుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ దాదిబత్తిన పెంచలరెడ్డి భార్య దాదిబత్తిన రత్నమ్మ తనకు సంబందించిన భూమిని హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్ళిళ్ళు చేసి ఇద్దరు కుమారులకు గతంలో ఆస్తిని పంచి పెట్టడం జరిగింది. తనవద్దఉన్న మరికొంతమంది భూమిని ప్రస్తుతం ఆయన సాకుకుంటున్న కూతరు కుమారుడు (మనవడు) బూసుపల్లి జితేందర్రెడ్డికి సర్వే నెంబర్ 543 ఎనిమిది ఎకరాల భూమిని పంచిపెట్టాడు. మనవడుకి తల్లిదండ్రులు లేకపోవడంతో పెంచల్రెడ్డి రత్నమ్మ ఇంట్లో తన వద్ద ఉంచుకొని చాక్కుంటున్నాడు. దీనిపై ఆగ్రహించిన చిన్నకుమారుడు శివశంకర్రెడ్డి కోడలు శారదమ్మ సోదరుడు అంకినపల్లి పెంచల్రెడ్డి వృద్ధ తల్లిదండ్రులపై ఆస్తికోసం అసభ్య పదజాలంతో దూషిస్తు రత్నమ్మను జట్టుపట్టుకొని లాక్కోని వీధిలోకి శారదమ్మ అంకనపల్లి పెంచలరెడ్డి ,శివశంకర్రెడ్డి మరి కొంతమంది తీసుకొని వచ్చి దాడి చేస్తుండడంతో అడ్డుకున్న వారి పెద్దకుమారుడు దాదిబత్తిన శివశంకర్రెడ్డి కోడలు దాదిబత్తిన శారదమ్మ సోదరుడు అంకెనపల్లి పెంచలరెడ్డి మరి కొంతమందిపై దాడి చేసినట్లు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.